క్లుప్తంగా

ముస్లింలకు చికెన్, గుడ్లు పంపిణీ



ముస్లింలకు చికెన్, గుడ్లు, పండ్లు అందజేస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి: రంజాన్ పండుగను పురస్కరించుకుని జాతీయ వినియోగదారుల కమిషన్ రాష్ట్ర కార్యదర్శి కలవగుంట భరత్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం తొట్టంబేడు మండలం బీడీ కాలనీ, ఈదులగుంటలో ఉండే సుమారు 70 మంది ముస్లిం కుటుంబాలకు చికెన్, గుడ్లు, పండ్లు పంపిణీచేశారు. అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కలవగుంట భరత్‌రెడ్డికి ముస్లింలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మెహర్, ధన, బాలాజీరెడ్డి, వంశీ, మునిరెడ్డి, లితేష్, రవి, శ్రావణ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వార్షికోత్సవాలు



భావనారుషి ఆలయం

నారాయణవనం: మండలంలోని పాలమంగళం ఉత్తరపుకండ్రిగలోని భద్రావతీ సమేత భావనారుషి ఆలయంలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న వార్షికోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం విఘ్నేశ్వర పూజ, నైవేద్య సమర్పణ, వితరణ ఉంటుందని, 13న తేదీ శనివారం ఉదయం ఉత్సవమూర్తులకు అభిషేకం, మధ్యాహ్నం ఆర్జిత కల్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాదాల వితరణకు ఏర్పాట్లు చేశామన్నారు. రాత్రి వ్యాఘ్రవాహన సేవలో స్వామివారి గ్రామోత్సవం ఉంటుందని తెలిపారు. చివరి రోజైన ఆదివారం ఉదయం మహానైవేద్యం సమర్పణ అనంతరం సాయంత్రం చక్రస్నానంతో ఉత్సవాలు పరి సమాప్తమవుతాయని తెలియజేశారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

పారిశుధ్యం మెరుగుకు చర్యలు

బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలో నిలో పారిశుధ్యం మెరుగు పరిచారు. గ్రామం, దళితవాడల్లోని మురుగు కాలువల్లోని మురుగును గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ కూలీలతో తొలగించారు. అలాగే వీధుల్లో చెత్తాచెదారాన్ని తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. తాగునీటి ఓవరు హెడ్ ట్యాంకులో క్లోరినేషన్ చేయించారు. మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమలు వృద్ధికాకుండా మలాథిన్ పిచికారీ చేయించారు.

బైక్ బోల్తాపడి యువకుడి మృతి

సత్యవేడు: మండలంలోని రాచపాళెం మలుపు వద్ద గురువారం సాయంత్రం బైక్ బోల్తాపడి యువకుడు మృతిచెందాడు. శ్రీసిటీ ఎస్‌ఐ కథనం మేరకు.. పుత్తూరు ఎన్‌జీఓ కాలనీ, బాపూజీ స్ట్రీట్‌కు చెందిన ఆర్.జగదీశ్(23) పాండూరు సమీపంలోని ఏజీ ఇండస్ట్రీస్‌లో పనిచేస్తున్నాడు. ఫోన్ మరమ్మతులు చేసుకునేందుకు గురువారం మధ్యాహ్నం సత్యవేడు వెళ్లాడు. తిరిగి సాయంత్రం ద్విచక్ర వాహనంపై వస్తుండగా రాచపాళెం మలుపు వద్ద అదుపుతప్పి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని స్థానికులు సత్యవేడు సీహెచ్‌సీకి తరలించారు. డాక్టర్ చంద్రన్ పరీక్షిస్తుండగానే అతను మృతిచెందాడు. ఎస్‌ఐ శ్రీకాంత్‌కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా జగదీశ్ భార్య చందన 9 నెలల గర్భిణి. ఆమెకు ఆదివారం సీమంతం జరగనుంది. ఇంతలో ఈ ప్రమాదం జరిగిందని స్నేహితులు, తోటి కార్మికులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

కరెంటు షాక్‌తో కూలీ...

కరెంటు షాక్‌కు గురై కూలీ మృతి చెందిన సంఘటన గురువారం సత్యవేడులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం..సత్యవేడుకు చెందిన మునస్వామి ఇంట్లో గ్రానైట్ రాళ్లు అమర్చేందుకు పంజాబ్ రాష్ట్రం, సాహిబ్‌రూపనగర్ చాంకౌర్‌కే చెందిన కూలీలు కొందరితో కలసి రాముకుమార్ వచ్చాడు. ఇంటి గ్రానైట్ రాళ్లు మెషిన్‌తో కట్ చేస్తున్న సమయంలో విద్యుత్ వైర్ల నుంచి షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్‌ఐ వీరాంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శివలింగం ఊరేగింపు

సత్యవేడు: ప్రజాపిత బ్రహ్మకుమారీల ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మందనంబేడులో శివలింగ ఊరేగింపు ఘనంగా సాగింది. గురువారం రాత్రి కడపజిల్లా సిద్ధవటం నుంచి తీసుకువచ్చిన వజ్రలింగంను మినీవ్యాన్‌పై ఉంచి ఈ ఊరేగింపు నిర్వహించారు. బ్రహ్మకుమారీలు శివకుమారి, అరుణ, లక్ష్మి మాట్లాడారు. ఆధ్యాత్మిక, నైతిక విలువలు పెంపొందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. సహజ రాజయోగ విద్యతో ఆధ్యాత్మికత విలువలు ఉద్దీపనం చెందుతాయని, తద్వారా ప్రజలు సుఖం, శాంతి, ఆనందం కలుగుతుందని పేర్కొన్నారు. ఈనెల 18వ తేది వరకు శివలింగ రథయాత్ర నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్ శివరంజని, వెంకటేశ్వర్లు, రఘునాథరెడ్డి, వెంకటేశన్, శివ భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు



శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ముస్లింలు



ముస్లింలకు ఎమ్మెల్యే ఈద్‌ముబారక్

శ్రీకాళహస్తి: పట్టణంలోని ముస్లింలు గురువారం రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆర్ట్స్ కళాశాల, బస్టాండు వద్ద ఉన్న ఈద్గా మైదానాల్లో ముస్లింలు ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను ముస్లిం మతపెద్దలు ఆశీర్వదించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖురాన్‌లో చెప్పినట్లు పదిమందికి సాయం చేస్తే అల్లా మనకు బలాన్ని ఇస్తారన్న మాటను నమ్మి తాను ప్రజా సేవ చేస్తున్నట్టు వివరించారు. ఆలయ పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, నాయకులు ఉన్నం వాసునాయుడు, లోకేష్‌యాదవ్, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ సిరాజ్‌బాషా, ఫజల్, గోరా, పఠాన్ ఫరీద్, ఆరీఫ్, బాబు, అమాన్, మునీర్, అస్లాం, జిలానీ, వాజిద్, బావాజీ, అబిద్, షరీఫ్, జబ్బార్, షఫీ, అరిఫ్, అక్బర్, నజీర్, జహంగీర్, సయ్యద్, చంద్రరాజు, కంతా ఉదయ్‌కుమార్, రామచంద్రారెడ్డి, కోవి చంద్రయ్య నాయుడు, గరికపాటి చంద్ర, చింతామణి పాండు, శరవణ, గంగాధరం, మాతయ్య, పాండు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంటలో..

రేణిగుంట: మండలంలోని ముస్లింలు గురువారం రంజాన్‌ను పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రేణిగుంటలోని ఈద్గా మైదానం వద్దకు ఉదయమే అధిక సంఖ్యలో తరలివచ్చి సామూహిక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు పండుగ విశిష్టత, అల్లా కరుణ గురించి వివరించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈదుల్ ఫితర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వైఎస్సార్ సీపీ రేణిగుంట పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేషం ఈద్గా వద్ద ముస్లింలకు మజ్జిగ, జ్యూస్ పంపిణీ చేశారు.

ఏర్పేడులో..

ఏర్పేడు: మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు గురువారం రంజాన్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఏర్పేడు, పాపానాయుడుపేట, మ్రత్రిమంద, మాధవమాల, పోతుమానిగుంట, ముసలిపేడు తదితర గ్రామాల్లో ముస్లిం మతపెద్దలు ఈద్గాలో ప్రార్థనలు చేశారు. ముస్లింలు ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేదలకు నగదు, దుస్తులు, గోధుమలు, పండ్లు దానం చేశారు. మధ్యాహ్నం పేదలకు అన్నదానం చేశారు.

శాంతియుత జీవనమే ఇస్లాం ప్రబోధం

వరదయ్యపాళెం: శాంతియుతంగా జీవించాలని ఇస్లాం ప్రబోధిస్తుందని, పేదలకు అండగా ఉంటూ, అందరితో సోదరభావంతో మసలుకోవాలని ముస్లిం మత పెద్దలు ధార్మికోపన్యాసం చేశారు. రంజాన్ పండుగను గురువారంమండలంలోని ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ మాసంలో ఉపవాసాల విరమణ అనంతరం మసీదులో, స్థానిక ఈద్గా మైదానం వద్ద ముస్లింలు, మతగురువులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు ప్రసంగిస్తూ ఉపవాస దీక్ష చేస్తే మనస్సు, శరీరం శుభ్రపడుతాయని, కొత్త ఆలోచనలు, శాంతియుత జీవనం, సోదరభావంతో మెలిగేందుకు దేవుడు సహాయపడతారని ప్రవచించారు. పరస్పరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే గౌసియా నగర్, ముస్లింపాళెం, సంతవేలూరు, గోవర్ధనపురం, పెద్ద పాండూరు, కడూరు గ్రామాలలో ముస్లింలు పండుగను ఘనంగా నిర్వహించారు..

బుచ్చినాయుడుకండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని నీర్పాకోట, కాటూరు, గాజులపెళ్లూరు మసీదుల్లో ముస్లింలు రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలకు హిందువులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

పిచ్చాటూరులో..

పిచ్చాటూరు: మండలంలోని ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఐదు మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు, నమాజ్ చేశారు. మధ్యాహ్నం పేదలకు అన్నదానం చేశారు. మతాలు వేరైనా అందరూ సోదరభావంతో కలిసి ఉండాలని, ఈ ఏడాది కూడా వర్షాలు సమృద్ధిగా కురిసి అరణియార్ నిండి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ముస్లిం మతపెద్దలు ఆకాంక్షించారు.

రంజాన్ ప్రార్థనల్లో నూకతోటి రాజేష్



నాగలాపురం: నాగలాపురంలో రంజాన్ పండుగ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు, నమాజ్ చేశారు. సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ వారితో పాటు నమాజ్ చేశారు. వారికి రంజాన్ శుభాకాంక్షలు చెప్పారు. వారు తన దృష్టికి తెచ్చిన సమస్యపై స్పందించారు. మసీదు ప్రహరీగోడ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు అపరంజిరాజు, సర్పంచ్ చిన్నదొరై సుధా, నాయకులు మహేష్ రెడ్డి, జగదీష్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, ఉదయ్, కులశేఖర్, దేశన్, దేశప్పన్, ప్రకాష్, ధనరాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



రేణిగుంటలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ఏర్పేడులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

సంక్షేమ సారథిని మళ్లీ గెలిపించుకుందాం



పల్లంలో ప్రచారం చేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి



ప్రచారం చేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

ఏర్పేడు: సంక్షేమ సారథి వైఎస్‌జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని వైఎస్సార్ సీపీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి పిలుపునిచ్చారు. ఆమె గురువారం పల్లం, పల్లంపేట, పల్లంగొల్లపల్లి, ఎస్సీ, ఎస్టీ కాలనీలో ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత సీఎం జగనన్నకు దక్కుతుందన్నారు. మీ ఇంట్లో మంచి జరిగి ఉంటేనే ఓటు వేయాలని ఆయన అంటున్నారని గుర్తు చేశారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా పరిపాలన సాగించారని వివరించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రి, 40 ఏళ్ల రాజకీయ అనుభవం అని చెప్పుకునే చంద్రబాబు నాయుడు ఏనాడూ ప్రజల గురించి పట్టించుకోలేదని దుయ్యబట్టారు. తన పాలనలో చేసిన ఒక్క మంచి పని అయినా ఉందా అని నిలదీశారు. ఆయన ఏనాడూ ఒంటరిగా పోటీచేయలేదన్నారు. చంద్రబాబు ప్రజలను మోసం చేయడానికి ఇష్టారీతిన హామీలు ఇస్తున్నారని చెప్పారు. అలాంటి మోసపూరిత మాటలు నమ్మవద్దని పేర్కొన్నారు. మీకు జరిగిన మంచిని గుర్తుంచుకుని ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎంపీగా గురమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, ఎంపీపీ గీత, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్ యాదవ్, మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, కుమార్‌రెడ్డి, భక్తవత్సల నాయుడు, శ్రీనివాసులు, గాండ్ల శివకుమార్, వెంకటాద్రి, బాలయ్య, సుబ్బరామయ్య, అంకయ్య, గురవయ్య, గంగయ్య, సుబ్బారావు, సురేఖ, గుణశేఖర్ నాయుడు, వెంకట్రామనాయుడు, మునిరత్నం నాయుడు, ప్రభాకర్ నాయుడు, చెంగల్‌రాయులు, ప్రభు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీఓకు ఎన్నికల నిబంధనలు వర్తించవా?

- ఐదేళ్లుగా ఎంపీడీఓ కార్యాలయంలో ఏఓగా విధులు
- ప్రస్తుతం ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా అదే కార్యాలయంలో బాధ్యతలు
- ఉన్నతాధికారుల నిర్ణయంపై సర్వత్రా విమర్శలు



ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అనసూయ

వరదయ్యపాళెం: ఒకే కార్యాలయంలో ఏఓ(అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్)గా ఐదేళ్ల పాటు పనిచేసిన అధికారికి ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా అదే కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా బాధ్యతలు అప్పగించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అనసూయ అనే అధికారిణి 2019లో ఏఓగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించింది. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేస్తున్న పనిచేస్తున్న సుబ్రమణ్యం రాజు ఈ ఏడాది ఫిబ్రవరిలో ఉద్యోగ విరమణ చేశారు. దీంతో ఉన్నతాధికారులు ఆ స్థానంలో అనసూయకు ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా బాధ్యతలు అప్పగించారు. అయితే ఒకే కార్యాలయంలో ఐదేళ్లకు పైగా పనిచేసిన ఆమెకు ఎన్నికల సమయంలో అదే కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించడంపై చర్చకు దారితీసింది. ఆమె ఏకపక్ష నిర్ణయాలకు స్వయాన కార్యాలయంలోని కిందిస్థాయి అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అటెండర్ స్థాయి నుంచి పై అధికారుల వరకు దురుసుగా వ్యవహరిస్తూంటుందని ఆమెపై విమర్శలున్నాయి. ఇటీవల ఎంపీపీని సైతం తన గదిలోకి రావద్దని అల్టిమేటం ఇవ్వడంతోపాటు ఏకంగా ఎంపీపీ గదికి తాళం వేసి విమర్శలు ఎదుర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఆమెను ఇక్కడే నియమించడం విమర్శలకు తావిస్తోంది.

సూర్యప్రభపై లోకాభిరాముడి విలాసం

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం 8 గంటలకు స్వామివారు సూర్యప్రభ వాహనంపై కొలువై భక్తులకు కనువిందు చేశారు. ఉదయం 10.30 గంటలకు ఆలయ ఆవరణలో శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామస్వామి వారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా చేపట్టారు. రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు స్వామివారి చంద్రప్రభ వాహన సేవ వేడుకగా నిర్వహించారు.

బడుగుల ఆశాజ్యోతి జ్యోతిరావ్ పూలే



రేణిగుంట: జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న సిపాయి సుబ్రమణ్యం

రేణిగుంట: బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావ్ పూలే అని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. ఆయన గురువారం రేణిగుంట చెక్‌పోస్ట్ కూడలి వద్దనున్న జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతిరావ్ పూలే గొప్ప సంఘసంస్కర్త అని, అయన ఆశయాలను స్ఫూర్తిదాయకంగా తీసుకుని యువత ముందుకు సాగాలన్నారు. రేణిగుంట ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

జ్యోతిరావ్‌పూలే ఆశయాలను నెరవేరుద్దాం



జ్యోతిరావ్‌పూలేకు నివాళులర్పిస్తున్న వడ్లతాంగల్ బాలాజీప్రసాద్‌రెడ్డి

శ్రీకాళహస్తి: మహాత్మా జ్యోతిరావ్‌పూలే ఆశయాలను నెరవేరుద్దామని ఏపీబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్లతాంగల్ బాలాజీప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి మండలం టీఎంవీకండ్రిగలో గురువారం జ్యోతిరావ్‌పూలే జయంతిని జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అభిమానులకు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. వెనుకబడిన వర్గాలకు రాజ్యాధికారం దక్కినప్పుడే స్వాతంత్ర్యం వచ్చినట్టు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మునిరామిరెడ్డి, శ్రీనివాసులు, దొరబాబు, గోవర్ధన్‌రెడ్డి, శంకర్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మా మనోభావాలు దెబ్బతీయొద్దు

శ్రీకాళహస్తి: ప్రార్థనా మందిరాలు నిర్మించుకుని నిజమైన విశ్వాసపాత్రులుగా యేసు సేవ చేస్తున్నామని, తమ మనోభావాలు దెబ్బతినేలా కొందరు మాట్లాడడం సరికాదని శ్రీకాళహస్తి పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తెలిపారు. వారు గురువారం శ్రీకాళహస్తిలో సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ కొంతమంది పాస్టర్లుగా చెప్పుకుంటూ తమ మనోభావాలు దెబ్బతీసే విధంగా వార్తా పత్రికల్లో ప్రకటనలు ఇస్తున్నారని పేర్కొన్నారు. రాజీవ్‌నగర్‌లో తాము ప్లాట్లను ఆక్రమించుకున్నామని చేసిన ఆరోపణలు సత్యదూరమన్నారు. తమను అడ్డం పెట్టుకుని ప్రభుత్వాన్ని నిందించడం సరికాదన్నారు. అవాస్తవ ఆరోపణలు మానుకోవాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుందర్‌రాజ్, జీవమని, ఆంబ్రోస్, రవి డ్యాని, భాస్కర్‌రావు, రవికుమార్, రేవ, గంధం బత్తయ్య, కన్నలి రమేష్ పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



జంగాలపల్లిలో మహిళలతో మాట్లాడుతున్న ఎంపీ గురుమూర్తి

- ఎంపీ గురుమూర్తి
- ఏర్పేడు మండలంలో ఆత్మీయ పలకరింపు

ఏర్పేడు: సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికీ మంచి చేసిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని తిరుపతి ఎంపీ గురుమూర్తి కోరారు. ఆయన గురువారం జంగాలపల్లి, బండివానిపల్లి, పరమాలపల్లిలో గ్రామస్తులు, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థలతో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను ఇంటి వద్దకే అందించామన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో కుటుంబ సభ్యులు, బంధువులు కూడా పట్టించుకోకున్నా సీఎం జగనన్న వలంటీర్ల ద్వారా వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందులు నెలకొన్నా సంక్షేమ పథకాలను కొనసాగించారని తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు 600 హామీలు ఇచ్చి ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ఇప్పుడు మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ముందుకు వస్తున్నాడని వివరించారు. టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మితే 2014 నుంచి 2019 వరకు పడిన కష్టాలు మళ్లీ తప్పవని వివరించారు. సీఎం జగనన్న బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసి కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. విద్య, వైద్యానికి పెద్ద పీట వేసి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. చేసిన మంచిని గుర్తు పెట్టుకుని సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని, తిరుపతి ఎంపీగా తనును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు నారాయణ, పెంచలయ్య, మునిరామయ్య, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, నాయకులు గంగయ్య యాదవ్, గాండ్ల శివకుమార్, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, పరమాల చంద్రశేఖర్, పెరుమాళ్, చెంగల్‌రాయులు, విజయ, శేషాచలం, జానకిరామయ్య, గోవర్ధన్‌రెడ్డి, వేణు, జీపీ యాదవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన కావాలంటే జగనన్నే రావాలి



జీఎన్ కండ్రిగలో ప్రచారం చేస్తున్న రాజేష్

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్
- పలు గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం



వెలుతురుకండ్రిగలో మహిళలతో ముఖాముఖిలో రాజేష్

నారాయణవనం: రాష్ట్రంలో సుపరిపాలన కావాలంటే వైఎస్సార్ సీపీకి పట్టం కట్టి, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని ఆ పార్టీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ కోరారు. గురువారం ఆయన మండలంలోని తుంబూరు, తుంబూరు దళితవాడ, వెలుతురుకండ్రిగ, సుబ్బానాయుడుకండ్రిగ, గోవిందప్పనాయుడుకండ్రిగ, అరణ్యంకండ్రిగ, చిత్తూరుకండ్రిగ, పడివే టమ్మ ఎస్టీ కాలనీ, ఈశ్వర వైసీ, తుంబూరు వీవర్స్ కాలనీలో జోరుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ఓటర్లను కలిశారు. మే నెల 13న జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించాలని అభ్యర్థించారు. తుంబూరు పంచాయతీలో అరుణానదిపై కాజ్‌వే నిర్మాణం, తాగునీటి వసతి, రోడ్ల సమస్యలను గ్రామంలోని పార్టీ నాయకులు తన దృష్టికి తీసుకువచ్చారని, ఎన్నికల అనంతరం జగనన్న సీఎం కాగానే ప్రజల అవసరాలను నాయకులు, కార్యకర్తల సహకారంతో తీర్చుతానని ఆయన హామీ ఇచ్చారు. కైలాసనాథకోనను రాష్ట్ర పర్యాటక, దేవదాయ శాఖలతో ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. కులమతాలు, పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలను అందించినట్టు చెప్పారు. ఐదేళ్ల పాలనలో మీకు మంచి చేశామని భావిస్తేనే ఓటు వేయమని ధైర్యంగా అడుగుతున్న దమ్మున్న నాయకుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. చంద్రబాబు మాయమాటలు నమ్మరాదని, గత టీడీపీ పాలనలో జరిగిన అరాచకాలను గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రజలు రాజేష్‌కు బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు బీరేంద్ర రాజు, మండల పార్టీ కన్వీనర్ సారకాయలు, ఎంపీపీ దివాకర్ రెడ్డి, సర్పంచులు తుంబూరు నాగూరు, సాయిరవి, తిరువట్యం నాగూరు, ఎంపీటీసీ సభ్యులు హారతి, చెంచమ్మ, పొన్నుస్వామి, రవి, మణిరెడ్డి, వైస్ సర్పంచ్ మురళి, కైలాసకోన ఆలయ కమిటీ చైర్మన్ సుబ్రమణ్యం, పరంధామరెడ్డి, బాలాజీరెడ్డి, వెంకటేష్, మహేష్, లక్ష్మణ్, సుభాష్, దామోదరం, రాజారెడ్డి, మనో హర్, ఢిల్లీ బాబు, ఆర్ముగం, అయ్యప్ప తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

అందుబాటులో ఉన్నవారినే ఆదరించండి



రేణిగుంట మండలం గుత్తివారిపల్లిలో ప్రచారం చేస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

రేణిగుంట: నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్న వారినే గెలిపించాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి తెలిపారు. ఆమె గురువారం రేణిగుంట మండలం గుత్తివారిపల్లి, ఎస్టీ కాలనీ, పవిత్రానగర్, అగ్రహారం, అరుంధతీవాడలో ప్రచారం చేశారు. ఆమెకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఆమె ప్రతి ఇంటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కరోనా కష్టకాలంలో నియోజకవర్గ ప్రజలకు తోడుగా ఎవరున్నారో.. పక్క రాష్ట్రాల్లో ఎవరు దాక్కున్నారో ప్రజలు ఆలోచించాలన్నారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటామన్నారు. ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే, వారిని కలవాలంటే పక్కరాష్ట్రానికి వెళ్లాలని స్పష్టం చేశారు. జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో నూ అమలు కాలేదని, పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ జగనన్న పాలనలో పారదర్శకంగా పథకాలు అందాయని గుర్తు చేశారు. లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ అండగా నిలిచి మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రేణిగుంట ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సంధ్యారాణి, పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, పార్టీ యువజన విభా గం రాష్ట్ర కార్యదర్శి జువ్వల దయాకర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, రైతు సలహా మండలి నియోజకవర్గ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, యోగేశ్వరరెడ్డి, సర్పంచ్ మంజుల, ఆవుల మునివెంకట్రామిరెడ్డి, ఎంపీటీసీ ఉమ, లోకనాథం, మునిరెడ్డి, ఫి.ధనుంజయరెడ్డి, మురళి, సుబ్రమణ్యం, కోదండపా ణి, నాగభూషణం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు మజ్జిగ పంపిణీ

తిరుపతి కల్చరల్: హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ నగర అధ్యక్షుడు చిల్లీస్ అధినేత అంజి ఆధ్వర్యంలో గురువారం ఈద్గా మైదానంలో ముస్లింలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశా రు. రంజాన్ మాసం సందర్భంగా 30 రోజుల ఉపవాసం అనంతరం పవిత్ర ప్రార్థనలను ఆచరించిన ముస్లింలకు సుమారు పదివేల మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.